క్లుప్తంగా

ఓట్ ఫ్రం హోం



టేకుమట్ల: మండలంలోని వెల్లంపల్లి, రాఘవరెడ్డిపేట, దుబ్యాల, ఆరెపల్లి, కుందనపలి, బండపల్లి, మందలూరుపల్లి గ్రామాల్లో వృద్ధులకు, దివ్యాంగులకు అధికారులు ఇంటి వద్ద ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనిత, పంచాయతీ కార్యదర్శి భిక్షపతి, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు బంద్

చిట్యాల: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని శాంతినగర్‌లో ఉన్న ఆంజనేయ ఆగ్రో మిల్లు వద్ద సీసీఐ పత్తి కొనుగోలు మూడు రోజులు బందు చేయనున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కనకశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం వర్షం కారణంగా అలాగే ఆదివారం, సోమవారం కార్తీక పౌర్ణమి సెలవులు ఉండడం మూలంగా సీసీఐ పత్తి కొనుగోలు బందు చేసినట్లు తెలిపారు. కావున రైతులు ఎవ్వరు పత్తిని తీసుకరావద్దని కోరారు.

మండలంలో మోస్తరు వర్షం

కాటారం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం స్వల్పంగా తడిసిపోయింది. రైతులు వర్షాభావం నుంచి తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పలు ప్రయత్నాలు చేశారు.

రిజర్వేషన్లు ఇవ్వాలి

ఏటూరునాగారం: మండలంలోని కొండాయి పంచాయతీ పరిధిలో ఉన్న జనాభా ప్రతిపాదిక స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పరికి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూర్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కూడా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అవకాశం కల్పించే వారు అన్నారు. గ్రామంలోని జీవిస్తున్న అన్ని వర్గాల ప్రజలకు అవకాశం కల్పించి గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.

నియామకం



మహదేవపూర్: మండల కేంద్రానికి చెందిన వెంకటయ్యను కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు మండల అధ్యక్షుడు పోలు మోండయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



మంగపేట: మండలంలోని కమలాపురంలో మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన పంటను రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సెంటర్ ఇన్‌చార్జ్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు రాణాప్రతాపరెడ్డి, హరిబాబు, ప్రసాద్, సాంబయ్య, రాఘవులు, రమేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



భద్రాచలం: మసీదు వద్ద ముస్లింలతో మాట్లాడుతున్న పొదెం వీరయ్య



దుమ్ముగూడెం: పార్టీలో చేరిన సర్పంచ్ కృష్ణవేణికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య

- భద్రాచలం ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య

భద్రాచలం: తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తద్వారా రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని భద్రాచలం ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య వెల్లడించారు. అలాగే, భద్రాచలం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం ఆయన భద్రాచలం పట్టణంలో పలు చోట్ల ఎన్నికల ప్రచారం చేశారు. వ్యాపారసంస్థలు, ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరిస్తూ చేయి గుర్తుకుఓటు వేయాలని కోరారు. అలాగే, మసీద్ వద్ద వెళ్లి ముస్లింలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు. భద్రాచలం ప్రజలకు వరద, కోవిడ్ ఇతర కష్టసమయాల్లో తాను అందుబాటులో ఉండి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

దుమ్ముగూడెం: మండలంలోని అచ్చితాపురం సర్పంచ్ తెల్లం కృష్ణవేణి భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య సమక్షాన కాంగ్రెస్‌లో చేరారు. ఆమెకు ఎమ్మెల్యే వీరయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లంక అబ్బులు, నాయకులు బత్తుల శోభన్‌బాబు, కుంజా శ్రీను, తెల్లం వెంకటేష్, గంగోలు సర్పంచ్ మడకం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

మంగపేట: మండలంలోని గిరిజనేతరులతో పాటు జిల్లాలో పరిధిలోని ఏజెన్సీ ప్రాంత మండలాల గిరిజనులు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని మండల గిరిజనేతర ఐక్యవేదికలో పలువురు నాయకులు తెలిపారు. మండలంలోని బోరునర్సాపురం రామాలయంలో మండలంలోని గిరిజనేతరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి గ్రామానికి చెందిన రిటైర్డ్ సీబీఐ డైరెక్టర్ మన్నెం నాగేశ్వర్‌రావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనేతరులు మాట్లాడుతూ.. మంగపేట మండలం ఏజెన్సీ పరిధిలోకి వస్తుందని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో గిరిజనేతరులు ఎదుర్కుంటున్న సమస్యలు, ఇబ్బందులను వివరించారు. అనంతరం నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఇక్కడ గిరిజనులు, గిరిజనేతరుల మధ్య సమస్యగా అనుకోవద్దన్నారు. అందరు పూర్వం తాత ముత్తాల నుంచి కలిసి మెలిసి జీవిస్తున్నామని



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వర్‌రావు

ఎవరి హక్కులు వారికి ఉంటాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పా టు చేసుకుని చట్ట ప్రకారంగా ముందుకు సాగుతూ సమస్య పరిష్కారం కోసం ప్రణాళిక సిద్ధం చేసుకో వాలని తనవంతు సహకారం ఉంటుందన్నారు. గిరిజనేతర నాయకలు పరికి శ్రీనివాస్, పగిడిపలెఇల చంద్రం, వల్లెపల్లి శివప్రసాద్, తు మ్మల బెనర్జీ, డేగల ఆదినారాయణ, పయ్యావుల నర్సింహారావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

రేగొండ: పేదల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మోడెం ఉమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రావులపల్లి గ్రామంలో కారు గుర్తుకు ఓటేయాలని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, పేద ప్రజలకు అండగా గండ్ర వెంకటరమణారెడ్డి నిలబడ్డారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మైస సుమలతభిక్షపతి నాయకులు గోగుల అశోక్‌రెడ్డి, తాజోద్దీన్, రాజు, శంకర్, బుచ్చిరెడ్డి, కిషన్‌చారి పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నాయకులు

రేగొండ(కొత్తపల్లిగోరి): జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సాయిని విజయముత్యం, వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణివిద్యాసాగర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు నాయకులు ఉమేష్ గౌడ్, భిక్షపతి, కానుగంటి శ్రీనివాస్, ఆవుల మహేందర్, సుమన్, సుదర్శన్, నవీన్, కోటి, చంద్రమౌళి పాల్గొన్నారు.

గుడి కడతామని అక్రమ వసూళ్లు

- పోలీసులకు అప్పగింత

ఏటూరునాగారం: అమరావతి పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్తామని, శ్రీ గంగానమ్మ గుడి నిర్మాణం, అన్నదానం చేస్తామని మాయమాటలు చెప్పి ప్రజల నుంచి విరాళాలు వసూలు చేస్తున్న ఇద్దరు ప్రబుద్ధులను ఏటూరునాగారం అయ్యప్పసేవా సమితి సభ్యులు పర్వతాల లాలయ్య, గౌరిశంకర్, పెండ్యాల ప్రభాకర్, మల్లికార్జున్‌లు పట్టుకున్నారు. శుక్రవారం అయ్యప్పసేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తల్లాడ గ్రామానికి చెందిన నీడుగొండ వెంకటేశ్వర్‌రావు, గంజాయి శ్రీనివాస్‌లు అయ్యప్పస్వామి మాల ధరించి చందాల వసూళ్లకు పాల్పడ్డారు. ఇదే క్రమంలో మాల ధరించి తప్పుడు పనులు చేస్తున్నట్లు గుర్తించి వారిని విచారించగా అసలు విషయం బయట పడిందన్నారు. శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావులు గత వారం రోజుల నుంచి చుట్టూ పక్కల మండలాల్లో బైక్‌పై తిరుగుతూ ఏటూరునాగారంలోని గౌరిరాజా లాడ్జిలో ఉంటున్నారు. ఏటూరునాగారంలో మల్లికార్జున్ వద్దకు వచ్చి రూ.500లు వసూలు చేశారు. గుడి ఎక్కడ కడుతున్నారని, అన్నదానం



విరాళాలు వసూలు చేస్తున్న మాలధారులను పట్టుకున్న సేవా సమితి సభ్యులు

ఎక్కడ జరుగుతుందని చందా ఇచ్చిన వారు ప్రశ్నించారు. వారి బ్యాగులో తనిఖీలు చేయగా గుట్కా ప్యాకెట్లు లభించడంతో వారు దొంగ దీక్ష తీసుకున్న అయ్యప్పస్వామి మాలధారులని గుర్తించారు. అలాగే వారి ఫోన్‌లు, బ్యాగులు తనిఖీ చేయగా వారి వద్ద రూ.75 వేల నగదు ఉన్నట్లు గుర్తించామన్నారు. నగదును, బైక్ తోపాటు వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌లను ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. వీరిపై విచారణ చేపట్టి ఇలాంటి దొంగ స్వాములు మళ్లీ గ్రామాల్లో తిరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సేవా సమితి సభ్యులు పోలీసులను కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మంగపేట: ఆటోలో ప్రయాణిస్తూ రూ.25 వేల విలువైన సెల్ ఫోన్ పోగొట్టుకున్న మహిళకు గంటన్నర సమయంలో చెక్‌పోస్టు విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ దొరకబట్టి అప్పగించాడు. భద్రాచలం జిల్లా చెర్ల మండల కేంద్రానికి చెందిన రెడ్డి స్వరూప తన కుటుంబ సభ్యులతో కలిసి మల్లూరు శ్రీ హేమాచల క్షేత్రానికి దర్శనం కోసం వస్తున్నారు. ఈక్రమంలో మల్లూరులో ఆటో దిగి చూసుకోగా సెల్ ఫోన్ కనిపించలేదు. ఫోన్‌చేస్తే రింగ్ అవుతుండటంతో వెంటనే ఆటోలో వెనుదిరిగి బ్రాహ్మణపల్లి చెక్‌పోస్టు వరకు వెళ్లింది. అక్కడ తాత్కాలిక పోలీస్ చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌కు విషయం చెప్పింది. ఆటోలో నుంచి పడిపోయి ఉండొచ్చనే అనుమానంతో రాజ్‌కుమార్ వెంటనే తన ద్విచక్ర వాహనంపై ఫోన్ చేసుకుంటు వెళ్తుండగా రాజుపేటకు సమీపంలోనిని కొత్తూరు వద్ద గల హనుమాన్ టెంపుల్ వద్ద ఓ వృద్ధురాలు సంచిలో ఫోన్ రింగ్ అవుతున్నా ఎత్తకుండా కానిస్టేబుల్‌ను చూసి ఆత్రుతగా కనిపించింది. అనుమానం వచ్చి ప్రశ్నించగా తనకు రోడ్డుపై దొరికిందని చెప్పి అప్పగించింది. వెంటనే దొరికిన సెల్ ఫోన్‌ను యువతికి అందజేశాడు.



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న కానిస్టేబుల్ రాజ్‌కుమార్

బీఆర్‌ఎస్‌కు చరమగీతం పాడాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క



గంగారం: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

గంగారం: పేదల సంక్షేమమే ఇందిరమ్మపాలన లక్ష్యమని, అవినీతితో కూరుకపోయిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో చరమగీతం పాడాలని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గంగారం మండలంలోని పుట్టలభూపతి, పందెం, కోడిశలమిట్ట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎక్సైజ్ శాఖ కమిషనర్ బానోత్ మోహన్‌లాల్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, విజయ రూప్‌సింగ్ పాల్గొన్నారు.

కొత్తగూడ: ఏజెన్సీ గ్రామాల్లో ధరణి పేరుతో రద్దు చేసిన పట్టాలను పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. మండలంలోని గుండం, మొండ్రాయిగూడెం, ఎంచగూడెం, సాదిరెడ్డిపల్లి, కోనాపూర్, పొగుళ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, నాయకులు నారాయణరెడ్డి, కర్ర జనార్దన్‌రెడ్డి, సారయ్య, మొగిళి, సమ్మయ్య, పాల్గొన్నారు.

ఏటూరునాగారం: కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో నాయకులతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు.

సీతక్క గెలుపు ఖాయం

గోవిందరావుపేట: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క గెలుపు ఖాయం అయ్యిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. మండల కేంద్రం చల్వాయిలోని పార్టీ కార్యాలయంలో పెద్దపురం మొగిళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా సుధాకర్ హాజరై మాట్లాడుతూ.. సీతక్కని లక్ష్యంగా చేసుకొని నయా నయీం గ్యాంగును ములుగులో దింపినట్లు ఆరోపించారు.

ములుగు రూరల్: మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బీజేపీ యూత్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి యూత్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

మంగపేట: సీతక్క గెలుపుకోసం ఆమె కోడలు కుసుమాంజలి సూర్య మండలంలోని దోమెడ, చింతకుంట, నిమ్మగూడెం, చీపురుదుబ్బ, రమణక్కపేటతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల, జిల్లా నాయకురాలు రేగ కల్యాణి పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



కొయ్యూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



మహదేవపూర్‌లో..

మహాముత్తారం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఐ రంజిత్‌రావు అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి సూచనల మేరకు కాటారం సీఐ రంజిత్‌రావు ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులతో గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో సీఆర్పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. మహాముత్తారం ఎస్సై సుధాకర్, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

మల్హర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొయ్యూరులో కాటారం సీఐ రంజిత్‌రావు ఆధ్వర్యంలో కొయ్యూరు పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యూరు పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభించి పెట్రోల్ బంకు వరకు, కొయ్యూరు పుర విధుల్లో నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు సీఐ రంజిత్‌రావు తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ప్రలోభాలకు, భయభ్రాంతుకు గురికావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఏఎస్సై కుమారస్వామి, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మహదేవపూర్: మండలంలోని పెద్దంపేట గ్రామంలో కేంద్ర బాలగాలతో శుక్రవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించాలని గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ కవాతు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్సై రాజ్‌కుమార్, కేంద్ర బలగాలు, సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

మంథనిలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు
- నియోజకవర్గంలో విస్తృత ప్రచారం



మంథనిలో వాలీబాల్ ఆడుతున్న పుట్ట మధు

మంథని: ఈ మట్టిలో పుట్టి ఎదిగిన తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తానని బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు హామీ ఇచ్చారు. పట్టణంలో శాంతియుత వాతావరణం నెలకొల్పుతామన్నారు. శుక్రవారం ఆయన స్థానిక వాకర్స్, ఓపెన్ జిమ్ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం చేశారు. బొక్కలవాగును మినీ ట్యాంక్ బండ్‌గా నిర్మించామన్నారు. చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువులు, మైదానాల సుందరీకరించి పూర్తిచేయించామన్నారు. వాకింగ్ ట్రాక్స్‌లు, లైటింగ్‌లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈసందర్భంగావిద్యార్థులతో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు. అనంతరం హమాలీలతో కొద్దిసేపు మాట్లాడారు. కాగా, మహదేవపూర్ మండలం అంబట్‌పల్లికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి పుట్ట మధు, ఎన్నికల ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆశీర్వదించండి.. సేవకుడిగా పనిచేస్తా

రామగిరి(మంథని): ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తానని పుట్ట మధు కోరారు. బుధవారంపేట, రాజాపూర్, ఆదివారంపేటలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తానుబీసీ బిడ్డగా ఎదిగితే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. తనను అంతం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ నక్సలైట్లు, రౌడీయిజం చేసే వాళ్లను, స్మగ్లర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని తనను ఖతం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. నాయకులు శంకేశి రవీందర్, మ్యాదరబొయిన శారద, కాపురబొయిన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులదే కీలకపాత్ర

తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులదే కీలక పాత్ర అని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సింగరేణిలో కారుణ్య నియమాకం ద్వారా ఉద్యోగం పొందిన కార్మికులు చేపట్టిన పాదయాత్రలో ఆమె పాల్గొన్నారు. పుట్ట మధును గెలిపించాలని, సీఎం కేసీఆర్ మళ్లీ విజయం సాధిస్తే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆకాంక్షిస్తూ కారుణ్య నియామకమైన ఉద్యోగులు ఈ పాదయాత్ర చేపట్టారు. నాయకులు గౌతం శంకరయ్య, అల్లం పద్మ, పల్లె ప్రతిమ, కాపురబొయిన శ్రీదేవి, మ్యాదరబొయన కుమార్‌యాదవ్, దామెర శ్రీనివాస్, దాసరి మల్లేశ్, రేండ్ల సందీప్ పాల్గొన్నారు.



మహిళలను బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

పాదయాత్ర అభినందనీయం

సింగరేణి కార్మికుల సమస్యలు సీఎం కేసీఆర్‌తోనే పరిష్కారమవుతాయనే భావనతో యువ కార్మికులు చేపట్టిన పాదయాత్ర అభినందనీయమని పుట్ట మధు అన్నారు. కారుణ్య నియామక ఉద్యోగులు చేపట్టిన పాదయాత్రకు మధు ఓసీపీ-2 వద్ద స్వాగతం పలికారు.

మధుకు మద్దతుగా ప్రచారం

కమాన్‌పూర్(మంథని): గుండారం, నాగారం, కమాన్‌పూర్‌లో ఎంపీపీ రాసకొండ లక్ష్మితోపాటు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పుట్ట మధుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

మధును భారీ మెజారిటీతో గెలిపించాలి

మల్హర్(మంథని): పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. ఎడ్లపల్లిలో ఇంటింటా ప్రచారం చేశారు. పేదల ఆకలి తీర్చాలనే ఆరాటం ఉన్న సేవకుడు పుట్ట మధుకర్ అని ప్రశంసించారు. బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, సోషల్ మీడియా ఇన్‌చార్జి అక్కినవేన సుమన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పంతకాని వెంకట్‌రాజు, నాయకులు బాపు, రాధ శ్రీనివాస్, స్వరూప రమేశ్, నరేశ్, సత్యనారాయణ, బుచ్చయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

మహదేవపూర్(మంథని): అంబట్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ తోపుచర్ల సులోచనతోపాటు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి, నాయకుడు లింగంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీజేపీతోనే పేదలకు న్యాయం



29వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు



17వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: బీజేపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నాయకులు అన్నారు. బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పట్టణంలోని సుభాష్‌కాలనీ లోని 17వ వార్డులో ఆ పార్టీ ఇన్‌చార్జ్ దొంగల రాజేందర్, 29వార్డు ఇన్‌చార్జ్ సంతోష్, బూత్ అధ్యక్షుడు సిలువేరు కార్తీక్‌ల ఆధ్వర్యంలో కార్యకర్తలు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చందుపట్ల కీర్తిరెడ్డిని గెలిపించాని ఓటర్లను అభ్యర్థించారు. సింగరేణి, జెన్‌కో, కుటుంబాల పిల్లలకు మైనింగ్, ఇంజనీరింగ్ కళాశాలలు తీసుకురావడానికి కీర్తిరెడ్డి కృషి చేస్తారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. నాయకుడు లక్ష్మయ్య పాల్గొన్నారు.